


# మానవత్వం

ఎన్నవెల్లి రాజమౌళి

''ఓ చంద్రన్న...
ఓ చంద్రన్న..''

వెంకటవ్వ కేకలు ఆకాశాన్నం టొచ్చి ప్రతిధ్వనయ్యాయి. ఆ కేకలకు కరంటు మోటరు రిపేరు చేసుకుంటున్న చంద్రయ్య - బర్లకు గడ్డి మోపుకట్టు కుంటున్న రామయ్య - రామయ్య కొడుకు పరుగు పరుగున వచ్చారు.

ఉరేసుకున్న భూమయ్య....కాళ్లు పైకి లేపి పట్టుకుని ఆయాసపడుతున్న వెంకటవ్వ...చూడడానికే భయంగా ఉంది.

చంద్రయ్య గబగబ చెట్టెక్కి మండనుండి ఉరితాడు ఊడబెరికాడు.

రామయ్యనేమో భూమయ్య చంకల చెయ్యేసి పట్టుకోగా వెంకటవ్వ కాళ్లు పట్టుకుంది. చెరోదిక్కు పట్టుకుని మెల్లగ దించారు.

అక్కడిక్కడ చూడగా దూరంగా శంబు ఉంది. రామయ్య తన కొడుకుకు చెప్పడముతో శంబులో నీళ్లు తెచ్చి చంద్రయ్యకు ఇచ్చాడు. నీళ్లను ముఖముపై చల్లాడు చంద్రయ్య.

''భూమన్న...భూమన్న' అని గట్టిగ పిలిచాడు రామయ్య.

''అయ్యో నా కొంపముంచాడే...నా కింకేందిక్కే...పిల్లనోట్లే మన్నుపోసాడే...నా అయ్యో....నా అయ్యో...'' అంటూ చాతి గుద్దుకోసాగింది వెంకటవ్వ.

''జర్రాగు వదిన...కొంచెం కదులుతు న్నట్లుంది.'' రామయ్య అనడంతో - ఊపిరి బిగబట్టి దగ్గరకొచ్చింది వెంక టవ్వ. భూమయ్య గుండెపై చెవి పెట్టి గుండె చప్పుడు వింది.

గుండె కొట్టుకోవడం వినడం

తో ధగడంతా పోయింది.

ముఖానికి పట్టిన చెమట కొంగుతో తుడుచు కుంది.

''అన్నా...నేను అన్నం పెట్టి గడ్డికోస్తానని పోయిన. గంతే... ఇటు చూసేవరకల్లా మండకు ఉరే సుకుని వేలాడుతుండు. లభో దిభోమంటూ మొత్తు కుంటూ వచ్చిన. చెట్టంత మనిషాయే. నేనేమన్నా - మోస్తనా - మన్నా, పట్టీపట్టీ రెక్కలు పాయె '' అన్నది వెంకటవ్వ.

''గిట్లెందుకు చేసిండు చెల్లె'' అన్నాడు చంద్రయ్య.

''నాకేమెరుక అన్నా''

అటు ఇటు కదలడంతో చంద్రయ్య వెన్ను కింద చెయ్యేసి లేపి కూర్చుండ బెట్టిండు.

కూర్చుండుడు తోటె శంబు చేతికి ఇచ్చిండు రామయ్య. నీళ్ల త్రాగమన్నట్లు -

గుటగుట నీళ్ల త్రాగిండు భూమయ్య.

''గిట్లెందుకు చేసినవోయి. సిగ్గులేదా. పెళ్లాం, బిడ్డలేరనుకున్నవా!

ఒకటనడు. రెండనడు. మళ్లీ చంద్రయ్యనే - ''చప్పుడు జెయ్యవేమోయి..''

''.........''

''ఏదన్న ఉంటె మాకు జెప్పవా అన్నా'' రామయ్య అన్నాడు.

''ఏం చెప్పుతడు, చేసిందంతా చేసిండు. వద్దయ్యా బోర్లంటే విన్నడా? ఐదు జాగల్లేసె. ఒక టన్న పడకపోయె.''

''వానల్లేకపాయె, గీనల్లేకపాయె... నిరుడా, ఇయ్యేడా... ముణ్ణాలుగేండ్లాయే. మీదికెలి వాన పడంది. కిందికెలి నీళ్లెల్లొస్తయి.'' అన్నాడు రామయ్య. నువ్వన్నది నిజమంటూనే..''బోర్లు పడక పోని చెల్లె. మనకు బాకి లేదు. అంతమాత్రాన ఉరు సుకోవాల్నా.''

''బాకీలోల్లు వెంబడి పడ్డరు. ఏంజెయ్య మంటవు. సద్దామనుకున్న బావ....''

''సద్దామనుకోకుంటే ఇంకేం చేస్తం. లాగులోనికి గోదల అమ్మితిమి. కొత మిషనుకు చెట్లమ్మితిమి. పశువులు పొయ్యి పంటకు ఎరువులేకుంటాయే. చెట్లు పోయి వానలు పడకుంటాయే.''

కరక్టు చెప్పినవు బావ అంటూనే రామ య్య-''చాల్లే! నీ మాటలు ఎవరెన్నింటె సిగ్గుపోతది. బాకీలున్నోల్లంతా చస్తున్నారే భూమన్నా?

జవాబు ఇవ్వకుండానే పుల్లతో నేలమీద ఏదో రాయసాగాడు భూమయ్య.

ఇక్కడ జరిగిందంతా ఊర్లోకి పోయి రామయ్య కొడుకు చెప్పాడు.

భూమయ్య బిడ్డ దూరంనుండే ఏడ్చుకుంటూ వచ్చింది.

అది జూసిన భూమయ్య గుండె చెరువయ్యింది.

ఒక్కసారే బావురుమన్నాడు. బిడ్డకూడ మీద పడి ఏడవసాగింది. వెంకటవ్వ బిడ్డ మీద పడి ఏడవ సాగింది.

ఊరు ఊరంత కదిలి వచ్చింది. ఏడుపులకు మొగులే కూలుతదా అన్నట్లుంది.

ఎందుకంటె భూమయ్య ఆడోళ్లకు తొవ్విస్తడు.

ఒకర్ని అసిని అని అనడు. అంత మంచోడయ్యెప టికె అందరికి బాధ అనిపించింది.

ఈ బాధ చూడలేక అక్కడ చేరిన అమ్మలక్కలు తలో మాట అనసాగారు.

''ఎంత పన్జేస్తువు. గిట్లనా భూమన్న. పిల్లనోట్లె మన్ను పోస్తువు.'' అని ఒక్కామె అంటే-

''ఏమయిందిరా నీకు. ముత్యమోలే బిడ్డ, బంగా రమటువంటి పెళ్లాం. పొలాలుగిలాలు పెట్టుకొని నీకేం పొయ్యేగాలంరా'' ముక్కుచీదుకుంటూనే అంది ఇంకొకామె.

దగ్గరకు వచ్చి ఒళ్లు అంతా నిమురుకుంటూ - ''బాకీలు ఎక్కువైతే ఓ ఎకరం అమ్ముకోనుంటివి కొడుకా. పాణంపోతె వస్తదా'' అంటూ వల వల ఏడ వసాగింది ఓ ముసలమ్మ.

ఆమె కంటి దారలు భూమయ్య మోకాళ్ల మీద పడసాగాయి.

''చూడుండ్రి. నాగతేమయ్యేది! యాళ్లకు చంద్రన్న, రామయ్య వచ్చేపటికె దక్కాడు. లేకుంటె ఎంతసేపు ఆపేదాన్ని. నేనిడిస్తే సచ్చెటోడు. మళ్లీ లభోమంది.

''ఊకుందవ్వ. వూకుండు.'' అంటూ చుట్టూ ఆడో ళ్లంత చేరిండ్రు. అయినా ఎక్కెక్కిపడి ఏడుస్తూనే ఉంది ఎంకటవ్వ.

***

దర్వాదలకేలి తొంగి చూసిన భూమయ్య కూతురు-

''అమ్మ..అమ్మ శంకరయ్య సేట్ తాత, రామయ్య బాబాయి, చంద్రయ్య మామ, రాఘవేందర్ రావు పంతులు వస్తుండ్రె మనింటికి.''

''రాని తియ్యమ్మా. నువ్వు వెళ్లి దుకాణంల కిలో చక్కరితే పో.''

''ఏమయ్య వాళ్లంత వస్తుండ్లట. వెళ్లి రెండు చాపలెయ్యి కూర్చుంటారేమో.''

''ఆఁ.. ఆఁ..వెళ్తున్న..'' అంటూ బయటకు వచ్చాడు.

''నమస్తే సేట్, నమస్తే పంతులు. రాండి కూర్చొండి'' అంటూ చాపలు పరచాడు భూమయ్య.

''ఏం భూమయ్య నిన్నేమో చేసినవట. బిడ్డ పెళ్లికుండె. ఏమైంది నీకు'' అంటూనే కూర్చున్నాడు సేటు.

ఆయనతో పాటు అందరు కూర్చున్నారు.

''మనుషులకు బాధలు రాకపోతె మ్రానులకు వస్తయా? బాకీలు లేనిది ఎవరికి? బాకీలు ఉన్నో ళ్లంత చస్తే ఈ భూమి మీద చెట్లు గుట్టలే మిగులు తయి.'' అన్నాడు రాఘవేందర్‌రావు.

''అవు బాగానే చెప్పినవు. కొద్దో గొప్పో బాకీ అందరికి ఉంటది. బాకీ ఉన్నోళ్లంత గిట్లే జేస్తుం డ్రా?...రామయ్య వచ్చి చెప్పితే గాని ఈ సంగతి తెలువలేదు.'' అన్నాడు సేట్.

''అప్పైనా అడుగంది బువ్వపెట్టది. నీ కడుపుల బాధ తెలిసేతందుకు మాకేమన్న దివ్య దృష్టి ఉందా తెలువడానికి?... అయినా మన తడ్కపల్లిల మాన వత్వం మంట కలిసిందనుకున్నవా? ఇక్కడ మను షులే లేరా? ఆపదల ఒకరికొకరు కాకపోతే ఎట్ల...ఇది ఊరు కాదనుకున్నవా? లేక, అడవి అనుకున్నావా?'' అన్నాడు పంతులు.

''అస్సలింతకూ నీ పీకల మీద ఎవరు కూర్చు న్నారోయి.

బాకీ కట్టంది కలువదని-'' అన్నాడు చంద్రయ్య.

''..........''

''నాలెకు ముఖమేస్తే సమస్య తీరుద్దా. మాట్లాడ వేందోయి.''

''అది కాదు చంద్రయ్య బావ. రాఘవేందర్‌రావు పంతులు బిడ్డె పెళ్లాయె! ఆయన ఇచ్చిన డబ్బు ఇద్దా మంటె లేకపాయె. నాలుగేళ్లనుండి కాలం పాయె. ఒకగింజ కూడా చూడకపోతిమి. కాలమైతెనా నాకీ బాకీ ఓ లెక్కాగాదు.''

''అంత మాత్రాన చస్తే బాకీ తీరుదా. ఏదన్న ఉపాయం చేయాలె. డబ్బులు పుట్టకపోతే ఎటన్న పారి పోనుంటివి. గడికిన్ని గడికిన్న పంపుకో నుంటివి. మనిషి చస్తే బాకీ తీరుతుందా? అస్సలుకే మునుగుడాయె... ఉంటెనన్న అప్పుడిన్ని ఇప్పుడిన్ని తేర్చుకోవచ్చు'' అన్నాడు రామయ్య.

చూస్తుండంగ బిడ్డ, పెళ్లాం ఆగమై పోవు. ఏం పోయే కాలమో ఇది. పేపరు తెరిస్తే ఆత్మహత్యలే. భూమి మీద బతికెతందుకు మార్గాలే లేవా? ఒక్కటి కాకపోతే ఒక్కటి. ఏదన్న చేసుకొని బతకాలె. బాకీ లంటెనే భయపడెటోళ్లు బాకీ లెక్కువ చెయ్యొద్దు. కొద్దో గొప్పో తప్పుని సర్దైతె మెల్ల మెల్లగ తేర్చుకోవలె. అవు సేట్! ఎనుకట గిట్లున్నాది!''

''ఎనుకట గిట్లెక్కడిది. పైసకు పదిముళ్లేసేవారు. గోడకు కొయ్యకుండల ఎక్కడ జూసినా పైసలే. ఇదే కాక, నడుము చుట్టు పంచెముళ్ల పైసలు చెక్కు కోంది ఉండెవాళ్లు కాదు. ఏమంటవు పంతులు నేన న్నది నిజం గాదా!''

''నిజమే! వాళ్లు ఎంత దూరమైనా నడిచి వెళ్లే వాళ్లు. ఇప్పడి పిల్లలకైతె పగ్గం పెట్టు దూరంపోవా ల్నన్న బస్సో, సైకిలో, స్కూటరో కావల్సిందే. సిటీల లైతె సిటీబస్సులు ఉండనే ఉండె. ఆ కాలం వాళ్లు అంగీలు చంకల పెట్టుకపోయి- ఊళ్లొస్తె తొడు క్కుందురట. ఊరు దాటితే మళ్లీ చంకల పెట్టుకుందు రట. అంగీలు చినుగుతయని వాళ్ల భయం. ఇప్పటో ళ్లకు బాకీలంటె భయమేలేదు. పొదుపు చేయాలన్న ఆలోచనే లేదు. ఎంతుంటే అంత ఖర్చె. పిల్లలకు రూపాయి ఇస్తే బయటకు ఇసురుతరు. మనకైతే పైస ఇచ్చెటోళ్లు. ఆ పైసకు దోసెడు పుట్నాలు వచ్చేవి.'' అన్నాడు రాఘవేందర్‌రావు.

''నిజమే గతకాలం నాటి మాటలు చక్కగ చెప్పినవు పంతులు.'' అన్నాడు సేట్.

''సంపాదన ఎంతైతే అంతే సర్దుకోవాలి. ఆడంబ రాలకు పోయి ఆగం అయితున్నారు. ఇట్లయితే రానురాను ఇంకెన్నో కుటుంబాలు వీధినపడ

''సద్దామనుకోకుంటె ఇంకేం చేస్తం. లాగులోనికి గోదల అమ్మితిమి. కొత మిషనుకు చెట్లమ్మితిమి. పశువులు పొయ్యి పంటకు ఎరువులేకుంటాయే. చెట్లు పోయి వానలు పడకుంటాయే.''



## నేనం రెచ్చిపోను

సొట్టబుగ్గల సుందరి ప్రీతి జింటా అంటే కుర్రకారులో యమాక్రేజ్ వున్నట్లుంది. ఈ మధ్య ఆమె ప్రయాణిస్తున్న బ్లాక్ సవారీని రిజ్వీ కాలేజ్ స్టూడెంట్లు గుర్తుపట్టి బిలబిలామని గుంపులు గుంపులుగా వచ్చి కారుచుట్టూ చేరారు. దాంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయి ఎక్కడివాహ నాలక్కడ ఇరుక్కుపోయాయి. కాలేజీ కుర్రాళ్లకు తనమీదున్న అభిమానానికి లోపల్లోపల సంబరపడింది కానీ, పైకి మాత్రం అబ్బబ్బ... ఈ కుర్రాళ్లతో పెద్ద చిక్కొచ్చిపడిందే అని తెగ చిరాకు పడిపోయింది. పనిలో పనిగా కొందరు కొంటెపిల్లలు వేసిన కొన్ని క్వొశ్చెన్లకు నేను జానేమన్ సినిమా చేస్తున్నంత మాత్రాన రెచ్చిపోతాననుకున్నారా అంటూ చిలిపిగా సమాధానాలు కూడా చెప్పింది.

తాయి.'' అన్నాడు చంద్రయ్య.

''నువ్వన్నది నిజమే చంద్రయ్య బావ. ఈ ఆత్మ హత్యలను ప్రభుత్వం చూడలేక బ్యాంకు కిస్తుల వసూళ్ల వాయిదా వేయడమే కాక, ఇంకా అవసర మైతె అప్పులు కూడ ఇవ్వవట్రి.''

భూమయ్య దిక్కు తిరిగి '' అవు! భూమయ్య! సిద్దిపేట స్టేట్ బ్యాంకుల ఎంత అప్పుంది నీకు'' అన్న సేట్‌తో –

''నలభైరెండు వేల వరకు ఉంది'' అన్నాడు భూమయ్య.

ఇటు మాట్లాడుతుండగానే అటు చాయలు తీసుకువచ్చింది భూమయ్య కూతురు.

మాట మార్చి మనసులు చల్లబర్చు ఉద్దేశంతో –

''ఏం భూమయ్య! బిడ్డలగ్గానికొచ్చినట్లుంది. లడ్డూలు తినుడే ఆలస్యం!...ఏంపిల్లా! ఎప్పుడు తినిపిస్తవు!''

''పో తాతా...చూడు నాన్న! తాత ఎట్లం టుండో...''

''అనని తియ్యమ్మా. తాతాయే గందా..''

''నన్నైతే పో తాత అంటవు. రేపు మొగుడొస్తె..రా వయ్య అంటవు.'' పరాచికమాడాడు.

''అవ్వెవ్వెవ్వె'' అంటూ వెక్కిరిస్తూ తుర్రుమంది భూమయ్య కూతురు.

అంత బాధలోను అందరు నవ్విండ్రు. ''మరి ఇప్పుడు ఎట్ల జెద్దామోయి.'' అన్నాడు చంద్రయ్య.

భూమయ్య ఉలుకక పలుకక కూర్చున్నాడు.

''సరె అయ్యిందేదో అయ్యింది. నేనో ముప్పయి వేలు సర్దుతాను. మిత్తిగిత్తి లేకున్నా సరె. పంటలు పండినాక పంట పంటకు ఇస్తివాంటె సరె!'' అన్నాడు చంద్రయ్య.

''నేను కూడ పదివేలు ఇస్తాను. అంతకంటె ఎక్కువ నాతోని కాదు.'' అన్నాడు రామయ్య.

''మీ మానవత్వం చూస్తే నేనడిగినందుకు నాకు బాధగానే ఉంది. కాని ఏం చెయ్యాలే. కూతురు పెళ్లాయే....నాకు కూడ ఎల్లకుంటుండే. అయినా మిత్తితోను ఏబది వేల ఐదు వందలయ్యింది. అస్సలు నలుపై వేలిస్తే చాలు..మిత్తిగిత్తి అక్కర్లేదు. నా ఏబది వేలు కూడ మిత్తి లేకుండ కిస్తులు కిస్తులు నాలుగైదు పంటల్లో ఇస్తువుగాని – ఇప్పుడైతే నాకేమొద్దు.'' అన్నాడు సేట్.

''బ్యాంకుల బాకైతే ఎట్లాగు ఆపొచ్చు. ఇంక ఇంతమంది ఇట్ల సవులతు జేస్తుంటే చప్పుడు చెయ్యవేమోయి.''

''మీరెట్ల చెప్పితే అట్ల. కాదంటానా? సరే! నేనమంటున్న బావ.''

''పంతులు! రెండు మూడురోజుల్లో నేను, రామయ్య మీ బాకీ మీరు చెప్పి నట్లు నలుభైవేలు ఇస్తాం'' అన్నాడు చంద్రయ్య.

''సరె మంచిది.'' అన్నాడు రాఘవేందర్‌రావు.

జంతువులు, పక్షులు పంచుకు తింటుంటే – మనిషేమో ఉంచుక తింటడు. అప్పుడప్పుడు ఇటువంటి ఆపదలో పంచుక తినడం నేర్చుకోకపోతె ఎట్లా. ఎలాగు ఎప్పుడు ఉంచుక తినుడేనాయే.'' అన్నాడు సేట్.

ఈమాటకు అందరు ఔనంటూ ఏకీభవించారు.

''అవు సేట్! గా తెప్పల మీద ఏమో చల్లుతరట. కుత్రిమంగ వానవచ్చేతట్లు చేస్తరట. నిజమేనా?'' అన్నాడు రామయ్య.

''నిజమే! ఇప్పుడికే కర్నూలు జిల్లాలో వర్షం పడునట్లు జేసింది ప్రభుత్వం. దానిని మేఘమథనం అంటారు. మనదగ్గర కూడ కరీంనగర్‌లో రాత్రి ప్రయోగించారట.

అందుకేనేమో యియ్యాల్లేమో ఉరుములు. మెరుపులు బాగున్నాయి. వాన కొడుతదా ఏంది? అన్న చంద్రయ్యతో–

''కొట్టనయ్య. కొట్టని. జర్ర చల్లపడుతది'' అన్నాడు శంకరయ్య సేట్.

''వాన కొడితె ఏంది? కొట్టకుంటే ఏంది? మీకు'' అన్నాడు రామయ్య.

''రైతులు బతికితేనే మేము బతుకుతాం. లేకుంటే గింజలు అమ్మెటోళ్లు ఎక్కడికేలొస్తరు?''

ఆ మాట నిజమే అన్నాడు రాఘవేందర్‌రావు. '' వాన వచ్చేతట్లుంది పోదామా!'' అని సేట్ అన డంతో – ''ఏం వదినా వాన వచ్చేతట్లుంది! ఈ రోజు మా భోజనం ఇక్కడే'' అని గట్టిగా వంటింట్లో వెంకటవ్వకు వినవచ్చునట్లు అన్నాడు రామయ్య.

అక్కడనుండి అంతే గట్టిగ '' అందర్ని ఉండమనోయి. మానెడు బియ్యం వంటకు భయపడతనా ఏం?'' అంది వెంకటవ్వ.

★